 24-8-2016 సాక్షి

# 'అభివృద్ధి' నిధులు పక్కదారి..

- ఎంపీ లాడ్స్, సీడీపీ పథకాలతో ప్రయోజనం నిల్
- ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి
- ఈ పథకాలను వెంటనే రద్దు చేయాలి
- ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్



సమావేశంలో పాల్గొన్న జస్టిస్ రెడ్డప్పరెడ్డి, పద్మనాభరెడ్డి, రావు చెలికాని

నాంపల్లి: గ్రామాలు, పట్టణాల్లో అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టి, ప్రజలకు కనీస మౌలిక వసతులు తక్షణం అందేలా చూసేందుకు ఉద్దేశించిన ఎంపీ ల్యాడ్స్(ఎంపీ ఎల్ఏడీఎస్.. మెంబర్ ఆఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ స్కీం), సీడీపీ పథకాలు పూర్తిగా దుర్వినియోగం అవుతున్నాయని, ఈ పథకాలను వెంటనే రద్దు చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్ష, కార్యదర్శులు జస్టిస్ రెడ్డెప్పరెడ్డి, ఎం.పద్మనాభరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం లక్డీకాపూల్‌లోని సుపరిపాలన వేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంట్ సభ్యుల కోరిక మేరకు 1993లో అప్పటి దేశ ప్రధాని పీవీ నర్సింహారావు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. 2005లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకూ నియోజకవర్గం అభివృద్ధి (సీడీపీ) పథకం కింద కోటిన్నర మేర నిధులు మంజూరు చేసేవారని గుర్తు చేశారు. రాష్ట్రం రెండుగా విడిపోయాక తెలంగాణలో 2016–17వ సంవత్సరంలో ఈ నిధులను మూడు కోట్లకు పెంచడం జరిగిందన్నారు. అయితే ఈ నిధుల వినియోగం సక్రమంగా జరగడం లేదని వారు ఆరోపించారు. కోట్లాది రూపాయల ఆడిట్ విషయంలోనూ నిర్లక్ష్యం జరుగుతోందన్నారు. వాస్తవంగా 2010లో ప్రభుత్వం ఈ నిధులను ఎలా ఖర్చు చేయాలనే అంశంపై మార్గదర్శకాలను కూడా విడుదల చేసిందన్నారు. ఒక్కో ప్రజాప్రతినిధి తన నియోజకవర్గంలో 25 శాతం తాగు నీటికి ఖర్చు చేయాలి. మిగతా నిధులు పంట కాలువలు, చెరువుల మరమ్మతులు, రోడ్లు వంటి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఉపయోగించాలనే నిబంధన ఉందన్నారు. ప్రజా సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకుని ప్రవేశపెట్టిన ఈ పథకాలు పూర్తిగా దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు. ప్రజాప్రతినిధుల పర్యవేక్షణలో జరగాల్సిన అభివద్ధి పనులను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల అనుచరులే పర్యవేక్షిస్తుండటం చేత పనుల్లో నాణ్యత ఉండటం లేదని వాపోయారు. చాలా మంది ప్రజాప్రతినిధులు ఈ నిధులను ఖర్చు పెట్టకపోవడం చేత మురిగిపోతున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పనులు భారీగా చేపడుతున్నందున ఇక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిధులు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 120 మంది ఎమ్మెల్యేలు, 40 మంది ఎమ్మెల్సీలు కలిపి 160 మంది ఉన్నారని, వీరి పేరిట ఏటా మూడు కోట్లు చొప్పున రూ.480 కోట్లు ఎటువంటి ట్రెజరీ కంట్రోల్, ఏ.జి.ఆడిట్ లేకుండా ఎక్కడా చర్చ జరగకుండా గుత్తు చప్పుడు కాకుండా ఖర్చు పెట్టడం జరుగుతోందని చెప్పారు. ఇదే డబ్బు గ్రామ పంచాయితీలకు ఇస్తే గ్రామ స్థాయిలో వారికి కావాల్సిన పనులు చేయించుకోగలరని చెప్పారు. అయితే ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ దృష్టికి వచ్చిన పనులను సూచించవచ్చన్నారు. ఒక వైపు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు నిధుల లేమితో అల్లాడుతుంటే..మరో పక్క ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పేరుతో జిల్లాల్లో నిధులు మురిగిపోతున్నాయన్నారు. కాబట్టి ఎంపీ ల్యాడ్స్, రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నియోజకవర్గాల అభివృద్ధి (సి.డి.పి) పథకాలను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఉపాధ్యక్షులు రావు చెలికాని పాల్గొన్నారు.

24/8/16
The Hindu

# Plea to scrap CDP

STAFF REPORTER

**HYDERABAD:** Forum for Good Governance (FGG) has requested the government of Telangana to scrap the constituency development programme (CDP), and release the funds thereof to the local bodies. Under CDP, each legislator in Telangana State is being given Rs. 3 crore, which they ought to spend on public works subject to prescribed guidelines. However, when it comes to creation of assets, there is no accountability, as the guidelines are very loosely framed, the Forum argued.

As per the guidelines issued in 2010, the funds are kept with the Chief Planning Officer of the district. District Collector issues administrative sanctions for the proposals by legislators, and the work is executed by agencies such as Rural Water Supply, Panchayat Raj, Irrigation, Municipal Administration and Roads and Buildings, and funds are released to them. The district audit officers are responsible for carrying out the audit of accounts and report to the Planning department.

24/8/16
The HANS INDIA

# Scrap CDF, hand over money to local bodies: Forum for Good Governance

OUR BUREAU

**Hyderabad:** Forum for Good Governance (FGG) on Tuesday demanded the Telangana government to scrap the Constituency Development Fund (CDF – from which funds are provided to MPs, MLAs and MLCs) and hand over the money to the local bodies. The FGG members pointed out that most of the MPs and MLAs did not spend their money and there was no proper audit done on the amount spent under the CDF.

Addressing a press conference here on Tuesday, FGG president Justice Reddappa Reddy, secretary M Padmanabha Reddy and vice-president Rao Chelikani said that the public money spent by the MLAs should be audited by the accountant-general but this was not happening.

There was no discussion and review of the works suggested by the MLAs/MLCs either in the Zilla Parishads in districts or in municipalities in cities. The CDF lacked transparency and accountability, said the FGG members. There was no audit done and if the audit was not done by June 30, it would be deemed to have done, they pointed out.

The FGG members observed that barring a few exceptions, the CDF was only helping the henchmen and party workers of MLAs/MLCs.

Padmanabha Reddy said that there were 120 MLAs and 40 MLCs in Telangana and Rs 3 crore for each would mean Rs 480 crore without any treasury control or AG audit. He said if this amount was transferred to local bodies like ZPs and Corporations, the needs of the people could be attended. "The MPs and MLAs can give proposals and these proposals can be discussed in ZP/Mandal/Corporation and works can be taken up. The audited accounts have to be approved by ZPs and Corporations before they are admitted," said Padmanabha Reddy.

Padmanabha Reddy said that 25 per cent of the funds should be allocated to drinking water. "With successful launch of Mission Bhagiratha and Mission Kakatiya, there is no need for MLA/MLC funds for drinking water, desiltation of tanks, etc," said Reddy.

Padmanabha Reddy said that the major work of MLAs/MLCs was to legislate. They should discuss the problems of people in Assembly and help government in finding solutions. In case the government did not want to scrap the CDF, the proposals of the legislators should be discussed in ZP/Corporation and form part of the plan of ZP/Corporation, he said.

The FGG members pointed out that in Nalgonda, CDF utilisation was audited by a private chartered accountant.

ఈనాడు 24/8/16

## జవాబుదారీతనం లోపించింది: సుపరిపాలన వేదిక

ఈనాడు, హైదరాబాద్: శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు నియోజకవర్గ అభివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయిస్తున్న నిధుల వ్యయంలో జవాబుదారీతనం లోపించిందని సుపరిపాలన వేదిక అధ్యక్షుడు జస్టిస్ రెడ్డెప్పరెడ్డి, కార్యదర్శి ఎం.పద్మనాభరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో వారు మాట్లాడారు. ఈ పథకం కింద ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఏటా రూ.3 కోట్లు ఇస్తున్నారని, ఈ నిధుల వ్యయంపై ఎలాంటి నియంత్రణ లేదని, నిబంధనలు పాటించడంలేదన్నారు. ఏటా సుమారు రూ.480 కోట్లు వృథా కావడమో, నిబంధనల మేరకు వ్యయం చేయకపోవడమో జరుగుతోందని ఆక్షేపించారు. ఖజానా నియంత్రణ లేకుండా, ఏజీ ఆడిట్ లేకుండా, ఏ వేదికపైనా చర్చజరగకుండా పనులు చేపట్టి నిధులు వ్యయం చేయడం సమంజసం కాదన్నారు. ఎంపీలకు ఇస్తున్న ప్రత్యేక నిధులూ వ్యయం చేయకుండా మిగిలిపోతున్నాయని, దీన్ని సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. నిజానికి జిల్లా ఆడిట్ అధికారి నిధుల వ్యయ గణాంకాలు తనిఖీ చేయాల్సి ఉంటుందని పేర్కొన్న వారు..అందుకుభిన్నంగా జూన్ 30వ తేదీ లోపు ఆడిట్ చేయకుంటే..అడిట్ అయినట్లుగా భావించడం దారుణమని వ్యాఖ్యానించారు. ప్రత్యేక నిధుల కేటాయింపు ప్రక్రియను నిలిపేసి..ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సిఫార్సు చేసిన పనులు చేసేలా నిబంధనలు సవరించాలని, ఆ నిధులు స్థానిక సంస్థలకు ఇవ్వాలని సూచించారు. నిధుల కేటాయింపు ప్రక్రియను ఆపివేయడం కుదరకుంటే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సూచించిన పనులపై జిల్లా పరిషత్‌లు లేదా పురపాలక సంఘాల్లో చర్చించాలన్నారు. ప్రత్యేక నిధుల వ్యయంపై జవాబుదారీతనం ఉండాలని, ఆ పనులను సామాజిక తనిఖీ పరిధిలోకి తీసుకురావాలన్నారు.

ఆంధ్ర జ్యోతి 24-8-16

## లెక్క లేకుండా.. నిధుల ఖర్చా..? : రిటైర్డ్ జస్టిస్ రెడ్డప్పరెడ్డి

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ : 'తెలంగాణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిపి 160 మంది ఉన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కింద ఒక్కొక్కరికి రూ. 3 కోట్లు చొప్పున రూ. 480 కోట్ల నిధులు కేటాయిస్తున్నారు. ఎలాంటి ట్రెజరీ నియంత్రణ, ఏజీ ఆడిట్ లేకుండానే ఈ నిధులను ఖర్చు చేస్తున్నారు. ఒక వ్యక్తికి తోచినట్లు నియోజకవర్గ అభివృద్ధి పేరుతో ప్రజాధనం ఖర్చు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. ఈ పద్ధతిపై ప్రభుత్వం పునఃపరిశీలన చేసుకోవాలి.' అని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సూచించింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇచ్చే ఈ నిధులను గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు ఇవ్వాలని డిమాండ్ చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో విలేకరులతో ఫోరం అధ్యక్షుడు, రిటైర్డ్ జస్టిస్ రెడ్డప్పరెడ్డి, కార్యదర్శి పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రావు చెలికాని మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి నిధులపై ఆడిట్ జరగకుంటే.. డీమ్డ్ టుబీ ఆడిట్ అన్నట్లుగా చట్టంలో ప్రొవిజన్ పెట్టారని, ఇది సరికాదన్నారు. 'నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ప్రభుత్వం నేరుగా జిల్లా కలెక్టర్ పేరు మీద రూ. 3 కోట్లు మంజూరు చేస్తుంది. ఈ డబ్బు జిల్లా ప్లానింగ్ అధికారి వద్ద పీడీ అకౌంట్లో జమ చేస్తారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు.. ఆ నిధులతో చేయాల్సిన పనుల జాబితాను జిల్లా ప్లానింగ్ అధికారికి తెలుపుతారు. సంబంధిత ఇంజనీర్లకు అధికారి డబ్బు విడుదల చేస్తాడు. చేసిన ఖర్చుపై ఆడిట్ నివేదికను జూన్ 30లోగా జిల్లా ఆడిట్ అధికారి సమర్పించాలి. సమర్పించని పక్షంలో ఆడిట్ అయినట్లుగానే భావించి అభ్యంతరాలే లేనట్లుగా ప్రభుత్వం భావిస్తుంది. అంటే.. కోట్ల రూపాయల వినియోగంపై ఆడిటింగ్ అషామాషీగా జరుగుతోంది ' అని ఫోరం నేతలు తెలిపారు. ఈ పనుల్లో ఎక్కువ శాతం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సన్నిహితుల హడావుడే ఎక్కువగా ఉంటోందని, వారే కాంట్రాక్టర్ల అవతారమూ ఎత్తుతున్నారన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నియోజకవర్గ అభివృద్ధి నిధులను నిలిపేయాలని డిమాండ్ చేశారు.

### దేవుళ్లకు ఖర్చు రాజ్యాంగ విరుద్ధం

తిరుపతి వేంకటేశ్వర స్వామికి రూ. 5 కోట్ల ప్రభుత్వ ధనంతో కిరీటం చేయించడం వంటివి రాజ్యాంగానికి విరుద్ధమని రిటైర్డ్ జస్టిస్ రెడ్డప్పరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడిన సందర్భంగా రూ. 5 కోట్లతో వేంకటేశ్వరుడికి కిరీటం చేయిస్తానన్న మొక్కును తీర్చుకుంటానంటూ సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనపై ఆయన ఈ మేరకు స్పందించారు. మత సంబంధమైన వ్యవహారాలకు ప్రజాధనాన్ని ఖర్చు చేయరాదన్నారు.

DC 25/8/16

# GOOD GOVERNACE FORUM WANTS CDP SCRAPPED

DC CORRESPONDENT
HYDERABAD, AUG. 24

The Forum for Good Governance has sought the scrapping of Constituency Development Programme (CDP), as funds are being diverted for other purposes, especially for henchmen and party workers of legislators. Telangana will be spending a whopping ₹480 crore per annum on 160 legislators (120 MLAs and 40 MLCs) which was at the rate of almost ₹3 crore on each legislator.